తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
12 జూలై 2026
పేజీలు : 8
Follow :

# కరుణించు వరుణదేవా..!

○ వర్షాల కోసం రైతుల ఎదురుచూపులు
○ వర్షాభావంతో ఆందోళనలో అన్నదాతలు



**సదాశివనగర్, జూలై 11 (జనంసాక్షి):** మంచి వర్షాలు కురవాలి.. పంటలు పండాలి. రైతుల ముఖాల్లో చిరునవ్వు వెల్లివిరియాలి అంటూ అన్నదాతలు వరుణ దేవుడిని వేడుకుంటున్నారు. ఆషాఢం సగం గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విత్తనాలు వేసి నెలరోజులు దాటిన సరిపడా వర్షం పడకపోవడంతో మొలకెత్తి, మొలకెత్తక పోవడంతో కొందరు రైతులు మళ్లీ రెండోసారి విత్తనాలు నాటారు. అడపదడప వర్షాలతో మొలకెత్తిన మొక్కలు ఆరిపోతుండడంతో చూసి రైతన్న గుండె బరువెక్కుతుంది. మండల వ్యాప్తంగా పలుచోట్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సాగు పనులు ముందుకు సాగడం లేదు. ఆకాశం వైపు ఆశగా చూస్తూ వరుణదేవుని కరుణ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కొందరు రైతులు వేసిన విత్తనాలు తేమ లేక మొలకెత్తకపోవడంతో ఆర్థిక నష్టం చవిచూస్తున్నారు. మరికొందరు వర్షాలు పడే వరకు సాగు పనులను వాయిదా వేస్తున్నారు. చెరువులు, కుంటలు, వాగులు నిండకపోవడంతో భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడుతోంది. బోర్లు ఎండిపోవడంతో సాగునీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. పశువులకు తాగునీరు, పచ్చిమేత కొరత ఏర్పడే పరిస్థితి కనిపిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన మండలంలో వరుసగా వర్షాలు లేకపోతే ఖరీఫ్ సాగు దెబ్బతింటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంతో పాటు రైతులకు అవసరమైన సలహాలు, సహాయ చర్యలు అందించాలని వారు కోరుతున్నారు.

# చెరువులో అడ్డగోలుగా తవ్వకాలు

○ఎక్కడ చూసినా గుంతలే ○ప్రజల ప్రాణాలకు ముప్పు
○అక్రమ మట్టి తవ్వకాలపై బీజేపీ కౌన్సిలర్ ఆగ్రహం
○అనుమతులు లేవన్న తహసీల్దార్



**రాయికల్, జనంసాక్షి:** రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువులో అడ్డగోలుగా జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు మరోసారి వివాదానికి దారితీశాయి. చెరువులో ప్రొక్లెయిన్లతో భారీగా మట్టి తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారనే సమాచారం అందడంతో బీజేపీ కౌన్సిలర్ కల్లెడ ధర్మపురి సంఘటనా స్థలానికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. అక్కడ మట్టి తవ్వుతున్న వారిని నిలదీసి వెంటనే ట్రాక్టర్లు, యంత్రాలను నిలిపివేయాలని ఆదేశించారు.
రోడ్డు పనుల కోసం కోట్ల రూపాయలతో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అవసరమైన మట్టిని నిబంధనల ప్రకారం కొనుగోలు చేసి తీసుకురావాలని, ప్రజల ఆస్తిగా ఉన్న చెరువును ధ్వంసం చేసే హక్కు ఎవరికీ లేదని కౌన్సిలర్ ధర్మపురి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఉన్నాయో వెల్లడించాలని డిమాండ్ చేశారు. చెరువు లో యథేచ్ఛగా గుంతలు తవ్వడం వల్ల వర్షాకాలంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారీ వర్షాలు కురిసినప్పుడు చెరువు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లలోకి నీరు చేరే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఆరోపించారు. ఇక చెరువులో ఎక్కడ చూసినా లోతైన గుంతలు ఏర్పడడంతో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల లోతు తెలియకుండా ఈతకు, బట్టలు ఉతికేందుకు లేదా ఇతర అవసరాల కోసం చెరువు వద్దకు వెళ్లే పిల్లలు, మహిళలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ విషయమై రాయికల్ తహసీల్దార్ నాగార్జునను జనం సాక్షి ప్రతినిధి సంప్రదించగా, పెద్ద చెరువులో మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని స్పష్టం చేశారు. సమాచారం అందిన వెంటనే ఆర్.ఐ పద్మయ్య, జిపిఓ సంఘటనా స్థలానికి వెళ్లి తవ్వకాలను, ట్రాక్టర్లను నిలిపివేశామని పట్టుకున్నామని, ఘటనపై విచారణ చేపడుతున్నామని తెలిపారు. అనుమతులు లేకుండా చెరువులో మట్టి తవ్వకాలు ఎలా జరిగాయన్న దానిపై స్థానిక ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ఫొటోగ్రఫీ పోటీల్లో పొనగంటి రాజు

# అరుదైన ఘనత..

**జాతీయస్థాయి ఎఫ్ఐపీ పోటీల్లో ఒకే సర్క్యూట్‌లో 15 అవార్డులు**



**జమ్మికుంట, జూలై 11 (జనంసాక్షి):** జమ్మికుంటకు చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ పొనగంటి రాజు జాతీయస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీ (ఎఫ్ఐపీ) నిర్వహించిన పోటీల్లో ఆయన ఒకే సర్క్యూట్‌లో 2 మెమోరియల్ ట్రోఫీ బెస్ట్ ఎంట్రెంట్ అవార్డులు, 8 బంగారు పతకాలు, 5 ఎఫ్ఐపీ రిబ్బన్లు సాధించి మొత్తం 15 అవార్డులు కైవసం చేసుకున్నారు. ఒకే సర్క్యూట్‌లో ఇన్ని అవార్డులు సాధించడం అరుదైన ఘనతగా ఫొటోగ్రఫీ వర్గాలు కొనియాడుతున్నాయి. ఈ విజయంతో జమ్మికుంటకు జాతీయస్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది.





# పేద విద్యార్థినికి హమ్ సంస్థ నుంచి రూ.5 వేల ఆర్థిక సాయం



**కరీంనగర్ టౌన్, జూలై 11, ( జనంసాక్షి)** హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివేకానంద డిగ్రీ ఉ పీజీ కళాశాలలో బీ.కాం మొదటి సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని పి.అక్షయకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయాన్ని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువు మధ్యలో ఆగిపోకూడదని, సమాజంలోని దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు చేయూతనివ్వాలని కోరారు. విద్యకు అందించే సహాయం ఒక కుటుంబ భవిష్యత్తును కూడా మార్చగలదని అన్నారు. డిగ్రీ పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ఆయుష్ ముందడను సంస్థ సభ్యులు అభినందించారు. సహాయం అందుకున్న విద్యార్థిని అక్షయ హమ్ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సాయం తన ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంది. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి టి. తిరుపతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి

# CMRF చెక్కుల పంపిణీ పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారిసహకారంతో లబ్ధిదారులకు అందిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు





కామారెడ్డి ప్రతినిధిజులై 11 (జనం సాక్షి ) నిజాంసాగర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (అఓఖీఈ) ద్వారా మంజూరైన చెక్కులను, జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక సహకారంతో, నేడు నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, మాగీ, వడ్డేపల్లి, మల్లూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే, జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారినిరంతర సహకారం, ప్రత్యేక చొరవతో నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు త్వరితగతిన మంజూరై, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం పారదర్శకంగా చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజాపండరి, సంబంధిత గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# 70 ఏండ్ల వయసులోకూడా బ్రతుకు పోరాటం



ఎలిగేడు,జూలై 11 (జనంసాక్షి) : 70 ఏండ్ల వయసులో కూడా జీవనోపాధి కోసం మక్క కంకులు అమ్ముతూ జీవనం సాగిస్తోంది సబ్బు శాంతమ్మ. ఎలిగేడు మండలం నారాయణ పల్లి గ్రామానికి చెందిన సబ్బు శాంతమ్మ నిత్యం ఎలిగేడు మండల కేంద్రానికి వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద మక్క కంకులు అమ్ముతూ జీవన పోరాటం సాగిస్తుంది. 70 సంవత్సరల వయస్సులో కూడా అదే వృత్తిగా ఎంచుకుని జీవనం సాగిస్తుంది. రెండు సంవత్సరాల క్రితం ఆమె భర్త కాళ్ళు విరిగి మంచానికే పరమితమయ్యాడు, గడ్డు పరిస్థితులు ఎదురైనా అధైర్య పడకుండా భర్తను సాకుతూ బతుకు బండి నడుపుతుంది. విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో పనిచేసుకుంటూ సబ్బు శాంతమ్మ ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది. శాంతమ్మ మాట్లాడుతూ ఎవరి పైన ఆధార పడకుండా చేతనైనన్ని రోజులు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తాను అని ధీమాగా చెబుతోంది. ఒకరి వంక చేతులు చాచి బ్రతికే కంటే, స్వంతగా పనులు చేసుకుని బ్రతకడం మేలు అంటుంది. స్వంత పనులలో ఎన్ని ఇబ్బందులు ఏర్పడినా ఓపికతో వాటిని తట్టుకుని జీవితాన్ని ముందుకు సాగించాలి అంటూ, స్వంత పనులలో ఉన్న ఆనందం ఏ పనులలో ఉండవు అంటున్నారు సబ్బు శాంతమ్మ.

# రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే పాలకవర్గం నియమించాలి

## రెడ్డి ఐక్యవేదిక డిమాండ్

### సదాశివనగర్‌లో రెడ్డి ఐక్యవేదిక నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### నిధులు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం: రెడ్డి సంఘాల హెచ్చరిక

**కామారెడ్డి ప్రతినిధి జులై11 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 16 కార్పొరేషన్లలో రెడ్డి కార్పొరేషన్‌ను చేర్చడం స్వాగతించదగ్గ నిర్ణయమే అయినప్పటికీ, ఇప్పటి వరకు ఛైర్మన్, పాలకవర్గాన్ని నియమించకపోవడం సమంజసం కాదని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సదాశివనగర్ మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శి, మాజీ మండల అధ్యక్షుడు కొప్పుల గంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమిటీ పెద్దల సమక్షంలో రెడ్డి ఐక్యవేదిక సదాశివనగర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్తి చంద్రారెడ్డి మాట్లాడుతూ, కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని, విద్య, వైద్యం, ఉపాధి, స్వయం ఉపాధి కోసం రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అడక్ కమిటీ అధ్యక్షుడు జుక్కంటి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ (ఇఛీ) రిజర్వేషన్‌ను పేద రెడ్డి యువత ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, బ్యాంకు రుణాల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెడ్డి కార్పొరేషన్‌కు వెంటనే ఛైర్మన్, పాలకవర్గాన్ని నియమించి నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు చేపట్టి ఉద్యమిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రాజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రామస్థాయిలో రెడ్డి సంఘాలు ఐక్యంగా పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని, రాజకీయాలకు అతీతంగా పేద కుటుంబాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఎర్రవాటి లింగారెడ్డి తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని 13 గ్రామాల రెడ్డి సంఘాలను సమన్వయం చేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి రెడ్డి సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



## జిల్లా పెయింటర్ అసోసియేషన్

# నూతన కార్యవర్గం ఎన్నిక

### నూతన జిల్లా అధ్యక్షులుగా నాంసాని నర్సయ్య

**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా పెయింటర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం జిల్లా కేంద్రంలో కొలువుదీరింది. గౌరవ అధ్యక్షులు గా డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధ్యక్షులుగా నాంసాని నర్సయ్య, ఉపాధ్యక్షు లుగా దావల్ల రవి,అరికోల్ల వెంకటేష్, బండారి శ్రీనివాస్,సెక్రటరీగా మినుముల సది,క్యాషియర్లుగా చంద్రగిరి సుమన్, పల్లె విజయ్,సలహాదారులుగా మెంగని నాగరాజు,తాడం ప్రసాద్,గడ్డం శంకర్, గరిగంటి రాజేందర్,మహ్మద్ తాజ్, ఆర్గనైజర్లుగా శనిగరం నాగరాజు,గడ్డం లక్ష్మణ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు నాంసాని నర్సయ్య మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత పెయింటర్లందరూ ఏకతాటిపైకి రావడం గర్వకారణమని,భవన నిర్మాణ రంగ కార్మికులంతా అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తమ వృత్తికి,ఇంటి యజమానులకు తగిన గౌరవాన్ని ఇస్తూనే, సభ్యుల సమస్యల పరిష్కారానికి,సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి రవి నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ,ఈ ఐక్యత భవిష్యత్తులో పెయింటర్ల హక్కుల సాధనకు,అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా

# అవగాహన ర్యాలీ

### చిన్న కుటుంబమే సంతోషకరమైన సమాజానికి పునాది:

### జిల్లా వైద్యాధికారి డా. జె. వెంకటి

**కామారెడ్డి ప్రతినిధి జులై11 (జనంసాక్షి)**




ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సిరిసిల్ల రోడ్డులోని రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం తిరిగి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వరకు కొనసాగించారు. ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి జనాభా నియంత్రణ, కుటుంబ నియంత్రణ అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి దంపతులు స్వచ్ఛందంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి తల్లి, శిశు ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. చిన్న కుటుంబం ద్వారా ఆరోగ్యకరమైన, ఆర్థికంగా బలమైన, సంతోషకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ అధికారి డా. రాజు, డా. వెంకటస్వామి, జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వేణుగోపాల్, ఆరోగ్య విస్తరణ అధికారి చెలపతి, సామాజిక ఆరోగ్య అధికారి ఠాగూర్, జిల్లా కార్యక్రమాల అధికారి పద్మజ, సలమ్మ, గణాంకాల అధికారి విట్టల్‌రావు, ప్రదర్శన నిర్వహణాధికారి నయీం, జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి సుధాకర్, రమేష్, శ్యామల, నవీన్, రవీందర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కుటుంబ నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించే నినాదాలు చేశారు.

**ప్రధాన నినాదాలు:**

చిన్న కుటుంబం –సంతోషకరమైన కుటుంబం

జనాభా నియంత్రణ – దేశాభివృద్ధికి బలమైన పునాది

చిన్న కుటుంబం – ఆరోగ్యకరమైన కుటుంబం

ఆరోగ్యకరమైన తల్లి – ఆరోగ్యవంతమైన శిశువు, అభివృద్ధి చెందిన దేశం కుటుంబ నియంత్రణను పాటిద్దాం – భావితరాలను కాపాడుదాం ఇద్దరే పిల్లలు – ఇంటికి వెలుగు ఈ ర్యాలీ ద్వారా కుటుంబ నియంత్రణ, తల్లి–శిశు ఆరోగ్యం, జనాభా నియంత్రణ ప్రాముఖ్యతపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.

# ఎల్లారెడ్డి బావ్ సార్ క్షత్రియ సమాజ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## బావ్ సార్ క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతే

**ఎల్లారెడ్డి జూలై 11జనంసాక్షి :**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డివిజన్ భావ్ సార్ క్షత్రియ సమాజ్ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడు వుంటాయని, బావ్ సార్ క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ జైతే అన్నారు. శనివారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని ఆ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు విలువైన మైక్ సెట్ బహుకరించారు. భావ్ సార్ క్షత్రియ సమాజం భవన ప్రారంభం రోజు రాష్ట్ర అధ్యక్షుడు ఇచ్చిన వాగ్దానం మేరకు ఆయనే స్వయంగా అట్టి మైక్ సెట్ ను తీసుకొచ్చి సంఘం ప్రతినిధులకు అప్పగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ...క్షత్రియ సమాజ్ అభివృద్ధి, యువత ప్రగతి, విద్యా అవకాశాల విస్తరణ కోసం ఎల్లప్పుడూ తమ సహకారం కొనసాగుతుందన్నారు. సమాజం ఐక్యతతో ముందుకు సాగితే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.
సమాజంలో విద్య, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, యువత సేవా దృక్పథంతో ముందుకు రావాలని ఉమేష్ జైతే పిలుపునిచ్చారు. భావ్ సార్ క్షత్రియ సమాజ్ సభ్యులందరూ ఐకమత్యంతో పనిచేస్తే సమాజ అభ్యున్నతి మరింత వేగవంతం అవుతుందని అన్నారు. సమాజ సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆ సంఘం ఎల్లారెడ్డి అధ్యక్షులు ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ...క్షత్రియ సమాజం సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. యువత ఉన్నత విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. తమ సంఘానికి మైక్ సెట్ బహుకరించిన రాష్ట్ర అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ లోని ఈసీఐఎల్ ప్రాంత సంఘం అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ...క్షత్రియ సమాజం సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. యువత ఉన్నత విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా నుండి వచ్చిన ప్రతినిదులు నారాయణరావు, ఘనటే సురేష్ కుమార్, హైదరాబాద్ ప్రతినిధి మహేందర్కర్ రమేష్, స్థానిక ప్రతినిధులు అమృత్ రావు, అరవింద్, జాడే చంద్ర ప్రకాష్, వి. శ్రీనివాస్ రావు, నాగేష్, గోపాల్ రావు సంఘం సభ్యులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలలో

# 446 కొత్త అడ్మిషన్లు

**పెద్ద కొడప్గల్ జూలై 11 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని 32 ప్రభుత్వ పాఠశాలలో బడిబాటలో భాగంగా శుక్రవారం వరకు 446 కొత్త అడ్మిషన్లు అయినట్లు విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా మరో 52 మంది విద్యార్థుల అడ్మిషన్ యూడైస్ లో నమోదు కాలేదని, సుమారు మూడు రోజులలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య 2273 ఉందని, 52 విద్యార్థుల యూడైస్ పూర్తికాగానే 2325 కు చేరుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు రాత పుస్తకాలను 100% అందజేయడం జరిగిందని, ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తులు ఈనెల చివరి వరకు విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రస్తుతం నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలలో యూకేజీ తరగతులు కొనసాగుతున్నాయని తెలిపారు.

# పెద్దపల్లి- మంథని పై ఓవర్ బ్రిడ్జి పై రోడ్డు ప్రమాదం

**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి నుండి మంథని వెళ్లే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై శుక్రవారం రామగిరి గ్రామానికి చెందిన ఉడుత దేవేందర్ మంతిని నుండి పెద్దపల్లి వైపు (ఎం ఎచ్ 01 డి ఆర్ 8348.) బుల్లోరా వాహనాన్ని అతివేగంతో అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న బజాజ్ ఆటో ట్రాలీని అదే వేగంతో వచ్చి ఎర్టిగాను ఢీ కొట్టగా ఈ ప్రమాదంలో ట్రాలీ కింద పడగా ఈ ప్రమాదంలో తూర్పాటి సమ్మయ్య కు గాయాలు కాగా సుల్తానాబాద్ నుంచి ఓడేడు వైపు వెళ్తున్న వాహనంలో ప్రయాణిస్తున్న ఓడేడుకు చెందిన రామగిరి వెంకటలక్ష్మి, మొండయ్య, రామకృష్ణలకు గాయాలయ్యాయి. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి పెద్దపల్లి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం చోటు చేసుకోవడంతో మంథని ఫ్లైఓవర్పై సుమారు గంటపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. మద్యం మత్తులో వాహనం నడిపిన బొలెరో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావుండకూడదు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## - మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలి

**పెద్దపల్లి,జూలై 10(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు నమోదు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅధికారులను ఆదేశించారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మసీదు సమీపంలోని 33వ వార్డు భారత్ నగర్, 19వ వార్డు బండారికంట లో జరుగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు కల్పించే ఈ ప్రక్రియలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి ఫారాలను సేకరించేటప్పుడు ఎటువంటి తప్పులు దొర్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సందేహాలను నివృత్తి చేసేందుకు మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు మున్సిపల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.అలాగే, గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సమైక్య సంఘాల సభ్యుల సహకారంతో ఎన్యూమరేషన్ ఫారాలను ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆర్.డి.ఓ. గంగయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డిప్యూటీ తహసీల్దార్ విజయ్,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఓటర్ సవరణ జాబితాను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి

## -డిప్యూటీ తహసీల్దార్ రాజేంద్రప్రసాద్

**ఎలిగేడు,జూలై 11(జనంసాక్షి) :**
ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమం లో భాగంగా మండల డిప్యూటీ తాసిల్దార్ రాజేంద్రప్రసాద్ శనివారం పర్యటించారు.ఈ సందర్భంగా బి ఎల్ వో ల ఓటర్ సవరణ జాబితాను సంబంధించి నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన కొత్త ఓటర్లను జాబితాలో చేర్చేందుకు ఫారం 6, అర్హతలేని లేదా తొలగించాల్సిన ఓటర్ల వివరాలకు ఫారం 7 వినియోగించాలని బిఎల్ఓ లకు వివరించారు. ప్రతి దరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలో పేర్కొన్న చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్, ఉప సర్పంచ్ బొడిగే శివకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఏ అశోక్, జిపిఓ ఎండి షఫీ, బి ఎల్ వో ఒదేశ్వరి, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి అర్హుడికి ఓటు హక్కు చేరేలా క్షేత్రస్థాయిలో సార్ పరిశీలన ?

## మహమ్మద్‌నగర్ మండలం హసన్‌పల్లి గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జును

**కామారెడ్డి ప్రతినిధి జులై11 (జనంసాక్షి):**
మహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (Special Intensive Revision – SIR) కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారుక్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఃఒంలు, ఃఒూలు నిర్వహిస్తున్న సార్ ప్రక్రియను స్వయంగా పరిశీలించడంతో పాటు, ప్రజలకు సార్ ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పంపిణీ చేసి, వాటిని సక్రమంగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరికి ఓటు హక్కు చేరేలా సార్ ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా పూర్తి చేసి సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు, వివరాలు సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.అలాగే గ్రామంలో సార్ కార్యక్రమం అమలవుతున్న తీరును, ఃఒంలు, ఃఒూలు ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న విధులను పరిశీలించిన ఏలే మల్లికార్జున్ గారు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా సార్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇంటింటికి వెళ్లి ప్రజలకు సేవలందిస్తూ సార్ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న ఃఒంలు, ఃఒూల సేవలను ఆయన అభినందించారు. ప్రజలందరూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి, అవసరమైన వివరాలను సకాలంలో అందించి ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఃఒంలు, ఃఒూలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ప్రమాద బీమా ఎంతో అవసరం




## జూనియర్ సివిల్ జడ్జి సరళరాణి

- సమాజంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యం ఏసిపి వెంకటేశ్వర రెడ్డి
- అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో..
- జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాల పంపిణీ..

**ఆర్మూర్,జూలై 11(జనంసాక్షి)**

ప్రజలకు మేలు చేసే సమస్యలను జర్నలిస్టులు వెలికి తీసి సమాజంలో మార్పు కోసం ప్రయత్నించాలని జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి చెప్పారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాద భీమా పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగా మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ప్రమాద బీమా చేయించడం అభినందనీ యమన్నారు. వార్తా సేకరణ కోసం వెళ్లే జర్నలిస్టులకు ప్రమాద బీమా ఎంతో అవసరం అన్నారు. అదే కాకుండా జర్నలిస్టులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడుకోగలుగుతామన్నారు. వృత్తితో పాటు ఆరోగ్యం సైతం ముఖ్యమని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా జర్నలిస్టులు అవగాహన కల్పించాలన్నారు. ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైందన్నారు. 24 గంటలు వార్తా సేకరణకు వెళ్లే జర్నలిస్టులకు ప్రమాద బీమా చేయించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు సమాజంలో నున్న చెడును వెలికి తీసి నివారణకు కృషి చేయాలన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పేదలకు చేతనైనంత సహాయం చేస్తున్నానని చెప్పారు. జర్నలిస్టులు అడగగానే ప్రమాద బీమా చేయించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ఫౌండేషన్ ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటానన్నారు. అనంతరం నవనాథపురం జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలను న్యాయమూర్తి సరళారాణి, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ పంపిణీ చేశారు. నవనాథపురం కార్యవర్గానికి ఫౌండేషన్ ద్వారా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్, కార్యదర్శి మ్యాకల దినేష్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి అర్గుల్ అజీమ్, సలహాదారులు మంచిర్యాల నరేందర్, బారడ్ గణేష్, సభ్యులు గోజురు మహిపాల్, తమ్మె వినోద్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, జర్నలిస్టులు విన్సెంట్, శ్రావణ్, మోహన్ రెడ్డి, గణేష్ గౌడ్, గటడి అశోక్, చరణ్ గౌడ్, సామ సురేష్, వెంకటేశ్వర్ గుప్తా, మహేష్, లిక్కి శ్రావణ్, మోహన్ బాబు, ముఖేష్, గటడి అరుణ్, ఘటడి రాజ్ కుమార్, రాంపూర్ శ్రావణ్, చిరంజీవి, పోహార్ కిరణ్, నితీష్, విట్టల్, సంజీవ్, హనీఫ్ ఫౌండేషన్ సభ్యులు ఒడ్డెన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సర్టిఫికెట్ లు ఇవ్వకుంటే గుర్తింపు రద్దు చేస్తాం

### ప్రైవేటు కళాశాలలకు జిల్లా ఇంటర్ విద్య అధికారి హెచ్చరిక

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11జనంసాక్షి**



ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులకు ఫీజుల బకాయిల పేరిట సర్టిఫెక్ట్ లు ఇవ్వకుండా వేధిస్తే ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ఆ కళాశాలల గుర్తింపును రద్దు చేస్తామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ హెచ్చరించారు. గత మార్చి వార్షిక, మే సప్లిమెంటరీ పరీక్షలలో ఇంటర్ పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులు పై చదువుల కోసం వారికి ఇవ్వాల్సిన టీ.సీ. లు, బోనోఫైడ్ ఇతర ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి ఇబ్బందులకు గురి చేసే కళాశాల యాజమాన్యాల పై బోర్డు నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు.
నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు కళాశాలల పై ఇంటర్ బోర్డు కు నివేదిస్తామనీ జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.

### మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ మెడలో

# నుంచి మంగళసూత్రం చోరీ

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11 జనంసాక్షి :**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టౌన్-3 పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బ ప్రాంతంలో తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళ మెడలో నుంచి మంగళసూత్రాన్ని , కమ్మలు అపహరించిన ఘటనకు సంబంధించిన సంఘటన స్థలాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బాధితురాలితో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు.
అనంతరం దర్యాప్తు అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ , ఘటన జరిగిన పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను వెంటనే పరిశీలించాలని , నిందితులను గుర్తించి అత్యంత వేగంగా అరెస్టు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని , నేరస్తుల కదలికలను సాంకేతిక ఆధారాలతో విశ్లేషించాలని కమిషనర్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( అడ్మిన్ ) శుభం ప్రకాష్ , నిజామాబాదు ఎ.సి.పి ప్రకాష్ , టౌన్ సి.ఐ శ్రీనివాస్ రాజ్ , టౌన్ 3 ఎస్.ఐ హరిబాబు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.




### ప్రపంచ జనాభా దినోత్సవంపై

# ప్రజలకు అవగాహన

**ముత్తారం,జూలై 11(జనంసాక్షి)**

ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ముత్తారం మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం నుండి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు కలిసి అడవి శ్రీరాంపూర్ ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.చిన్న కుటుంబం-సంతోషకర మైన కుటుంబం జనాభా నియంత్రణ-దేశాభివృద్ధి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్బంగా ఎంఎల్ హెచ్ పి వైద్యురాలు లావణ్య మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వనరులు పరిమితం కానీ జనాభా విపరీతంగా పెరుగుతోంది.దీనివల్ల విద్య, వైద్యం,ఉపాధి,ఆహారం,నీరు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి అని తెలిపారు.కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి,మహిళల ఆరోగ్యం,బాలికల విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఇద్దరు పిల్లల సూత్రాన్ని పాటించడం వల్ల కుటుంబంలో ఆర్థిక భారం తగ్గుతుందని, పిల్లలకు మెరుగైన భవిష్యత్ ఇవ్వవచ్చని చెప్పారు.అంతేకాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆరోగ్య పథకాల గురించి కూడా వివరించారు. గర్భిణీలు, బాలింతలకు అందించే సేవల గురించి ఆశా వర్కర్లు ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలని సూచించారు.అనంతరం సిబ్బందితో కలిసి అందరూ జనాభా నియంత్రణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సు గ్రేసీమని,సూపర్వైజర్ రమాదేవి,స్టాఫ్ నర్సు జాన్సీ,నర్సమ్మ ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదింటికల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### నూతన గృహప్రవేశం లో పాల్గొన్న తాసిల్దార్ మారుతి రెడ్డి

**గంభీరావుపేట జూలై 11(జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కొత్త పెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మండే భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామంలోని కొత్త పెల్లి రాజు మంజుల దంపతుల నూతన గృహప్రవేశం తాసిల్దార్ మారుతి రెడ్డి, కొత్తపెల్లి గ్రామ అధ్యక్షులు భాస్కర్ చేతుల మీదుగా గృహప్రవేశం నిర్వహించారు, భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడహు బలహీన వర్గాలకు ఎప్పుడు ఎల్లవేళలా ప్రజలకు అండదండగా ఉంటుందని ప్రభుత్వం ఏర్పడక ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పిన ప్రకారం అన్ని గ్యారెంటీలను అమలు చేస్తూ పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహాయంతో ఇంద్రమైండ్లు రానివారికి మళ్ళీ వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆజాం, మాజీ సింగిల్ విండో చైర్మన్ వంగ రాజనర్సింహారెడ్డి,, మాజీ ఉపసర్పంచ్ రాజనర్సు, ఇంద్రమ్మ ఇళ్ల కమిటీ మెంబర్లు గణేష్ గౌడ్ ఎలుక రాజు, మేడ కుమార్ ఎండి ఎదుల్ కాజా తదితరులు ఉన్నారు



### గంభీరావుపేటలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రవీందర్‌రావు జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట జూలై 11(జనం సాక్షి);**
గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోఫ్యాక్స్ చైర్మన్ రవీందర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ముందుగా మండల కేంద్రంలోని వీరాంజనేయ టెంపుల్ లో పూజలు నిర్వహించి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం



మిఠాయిలు పంపిణీ చేసి, అంగన్వాడి సెంటర్లలో పిల్లలు ఆడుకునేందుకు బాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ నిర్వహించారు రవీందర్‌రావు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు,పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రవీందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# భగీరథ నీరు బంద్..

## తాగునీటి కోసం సిరికొండ ప్రజల అవస్థలు

**మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో సిరికొండ, సర్పల్లి తాండలో తాగునీటి కోసం ప్రజల అవస్థలు**

**ట్యాంకర్ల ద్వారా తాత్కాలిక ఉపశమనం కల్పించిన సర్పంచ్‌లు.. శాశ్వత పరిష్కారం కోరుతున్న గ్రామస్థులు**

**సిరికొండ, జూలై 11 (జనంసాక్షి):**
సిరికొండ మండలంలోని సిరికొండ గ్రామం, సర్పల్లి తాండలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా ఇంటింటికీ భగీరథ నీరు రాకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు బోర్లు, చేతి పంపుల వద్ద బిందెలు, డబ్బాలతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీటి కోసం గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.
మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించినప్పటికీ, ప్రస్తుతం సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా సిరికొండ గ్రామంలోని పలు కాలనీలు, సర్పల్లి తాండలో ప్రజలు నిత్యావసరాల కోసం కూడా నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు.
ఈ సమస్యను గుర్తించిన సిరికొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లెల సాయి చరణ్ వెంటనే స్పందించి వాటర్ ట్యాంకర్ ద్వారా కాలనీల్లో తాగునీటిని సరఫరా చేయించారు. అలాగే సర్పల్లి తాండ సర్పంచ్ చందర్ కూడా తన తాండ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీటిని అందజేసి తాత్కాలికంగా ఉపశమనం కల్పించారు. సర్పంచ్‌ల తక్షణ చర్యలను స్థానికులు అభినందించారు.



అయితే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం తాత్కాలిక పరిష్కారమేనని, మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో ఏర్పడిన సమస్యలను వెంటనే గుర్తించి శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయానికి ఇంటింటికీ తాగునీరు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలం ముగిసినా తాగునీటి సమస్య కొనసాగడం ఆందోళన కలిగిస్తోందని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిశీలించి వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడకుండా మిషన్ భగీరథ సేవలను సక్రమంగా నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.



## గురువుల స్ఫూర్తితో క్రమశిక్షణగా ముందుకు సాగాలి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11 జనంసాక్షి :**
జీవన పయనంలో ప్రతి వ్యక్తికి గురువులు ఉంటారని, వారిని ఆదర్శంగా తీసుకొని న్యాయవాద వృత్తిలో ఎదగాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు శివ మంగల్ సింగ్, మదన్ లాల్ గుప్తా అన్నారు. గురుపూర్ణిమ వారోత్సవాల సందర్భంగా నిజామాబాద్ జిల్లా న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి కృష్ణానంద్, రాజ్ కుమార్ సుబేధార్ జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రతినిధులు బృందం కలిసి సీనియర్ న్యాయవాదులు శివ మంగళ్ సింగ్, మదన్ లాల్ గుప్తా లను వారివారి నివాసాలలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా తో ఘనంగా సత్కరించిన సమయంలో వారు మాట్లాడారు. నిరంతర అధ్యయనం, లేటెస్ట్ సుప్రీంకోర్టు, హైకోర్టు ల తీర్పులను వంటబట్టీచ్చుకోవాలని పేర్కొన్నారు.న్యాయవాదుల ముందుకు వచ్చే ప్రతికేసు ఫైల్ ను క్షుణ్ణంగా చదివి, డ్రాఫ్టింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి కృష్ణానంద్ సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, సుదర్శన్ రెడ్డి, పిల్లి శ్రీకాంత్, జయప్రకాశ్ లోయ, శరత్ చంద్ర, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్లో డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంప్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11: జనంసాక్షి**
నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్లో జర్నలిస్టులకు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి స్క్రీనింగ్ క్యాంపులో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే మాట్లాడుతూ.. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి క్యాంపులో ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ప్రీ విలేజ్ కార్డును సైతం జర్నలిస్టుల కోసం అందజేశారని, ఇందులో జె హెచ్ ఎస్ ఉన్న జర్నలిస్టులకు ఉచితంగా కంటి ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని తెలిపారు.
ఈఅవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ అగర్వాల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇచ్చే కార్డు తో పాటు జెహెచ్ఎస్ లో ఉచిత ఓపి, ఉచిత కంటి పరీక్షలు, ఉచిత సర్జరీలు నిర్వహిస్తారని తెలిపారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కు వెళ్లకుండా నిజామాబాద్ అగర్వాల్ ఆసుపత్రిలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా కళల ప్రతీక ,ప్రజా ఉద్యమ గొంతుక కామ్రేడ్ అరుణోదయ నాగన్న

**ప్రజా కవి వాగ్గేయకారుడు జయరాజ్**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 11జనంసాక్షి**
విప్లవోద్యమ చరిత్రలో అరుణోదయ నాగన్న గొంతు చిరస్మరణీయమని ప్రముఖ ప్రజాకవి వాగ్గేయకారుడు జయరాజ్ అన్నారు.అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ పరకాల నాగన్న సంస్మరణ సభ నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది.ముఖ్యవక్త జయరాజ్ మాట్లాడుతూ సూర్యుడు రాకముందే నిద్రలేపేది నాగన్న పాట అని, రాత్రి జోల పాట పాడేది పల్లెల్లో వెలుగులు నింపేది నాగన్న పాటేనని , సాధారణ జీవితముతో ఎంతో ఆదర్శంగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారనీ, ఎందరో అమరవీరుల త్యాగాలు ఆయన గొంతును అమలు కొని ఉద్యమ స్ఫూర్తిని నింపాయని అన్నారు. నాగన్న పాటలతో ప్రభుత్వాలను ప్రశ్నించాడు ,నిర్బంధాలను జైళ్లను సైతం చవిచూసి ఏనాడు వెనకడుగు వేయకుండా ప్రజా ఉద్యమంలో నిలిచాడు అని కొనియాడాడు. మార్క్సిజం , లెనినిజం ప్రజా ఉద్యమాలలో నాగన్న ను నిలబెట్టాయని వారు పేర్కొన్నారు. మట్టి మనిషి అని ప్రజల మనిషి అని మహా మనిషిగా నిలిచాడని అన్నారు.ఒగ్గు కథ బుర్రకథ నిత్య ప్రదర్శనలు తన పాటలతో నిత్యం ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలను ప్రజా సంఘాలను విస్తృతపరిచాలని, అరుణోదయ సంస్థకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా సాంస్కృతిని కాపాడాలని ప్రజా ఉద్యమా లను నిర్మించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షుడు ఎస్ కే అబ్దుల్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో రచయిత బి.నాగభూషణం, ఏఐకెయంఎస్ రాష్ట్ర నాయకు లు ఆకుల పాపయ్య, ఏ ఐ కె యం ఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య,పి వో డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ల సరిత, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాధర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిర్ప లింగం, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పరుచూరి శ్రీధర్,సూర్య శివాజీ, భూమన్నా, పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్ ,సూరిబాబు, సాయిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్‌ను పరిశీలించిన తహశీల్దార్
## వేగవంతంగా పూర్తి చేయాలి: తహశీల్దార్

**పెద్ద కొడప్గల్ జూలై 11 (జనంసాక్షి):**
ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పెద్ద కొడప్గల్ తహశీల్దార్ రాజశేఖర్ సూచించారు. శనివారం మండలంలోని కాస్లాబాద్, బేగంపూర్, వడ్లం గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ) ప్రక్రియను పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారం నింపుటలో ఎదురవుతున్న సమస్యలను ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. బీఎల్ఓలు ఫారం నింపుటలో ప్రజలకు సహకరించాలని సూచించారు. ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపినవారు వెంటనే సంబంధిత బూత్ స్థాయి అధికారికి అందజేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో సోషల్ ఆడిట్



**పెద్ద కొడప్గల్ జూలై 11 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ (సామాజిక తనిఖీ) నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష సిబ్బంది సంధ్యారాణి పాఠశాలలోని మౌలిక సదుపాయాలతో పాటు సుమారు 170 రకాల అంశాలపై సర్వే నిర్వహించి రిపోర్టు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఏఏపీసీ చైర్మన్ భానుబేగం, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### ముత్తారం ఎంఎల్‌హెచ్‌పీ వైద్యురాలు లావణ్య

ముత్తారం జూలై 11(జనంసాక్షి ): పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని ముత్తారం ఎంఎల్‌హెచ్‌పీ వైద్యురాలు లావణ్య కోరారు.ఈ సందర్భంగా వైద్యురాలు లావణ్య మాట్లాడుతూ..నులిపురుగులు పిల్లల ఎదుగుదలకు పెద్ద అడ్డంకి. అవి రక్తాన్ని, పోషకాలను పీల్చేస్తాయి.



దీనివల్ల పిల్లలు బలహీనంగా,చదువులో వెనుకబడి ఉంటారు.ఈ సమస్యకు పరిష్కారమే ఆల్బెండజోల్ మాత్ర" అని అన్నారు.ఈ మాత్ర పూర్తిగా సురక్షితం.ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వేసుకోవాలి.టీచర్లు,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పిల్లల ముందే మాత్ర వేయించాలి అని సూచించారు.మాత్రలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా ముఖ్యమని తెలిపారు.పిల్లలకు రోజూ సబ్బుతో చేతులు కడుక్కోవడం, గోళ్లు కత్తిరించడం,శుభ్రమైన నీరు, ఆహారం ఇవ్వడం,మరుగుదొడ్లు వాడే అలవాటు నేర్పాలి అని తల్లిదండ్రులకు సూచించారు.మండలంలో ఒక్క పిల్లవాడు కూడా మిస్ కాకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడమే లక్ష్యమని లావణ్య పేర్కొన్నారు.ఈ విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,స్థానిక నాయకులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## భీమ్‌గల్ ఊర పండగకు సర్వ సిద్ధం

భీమ్‌గల్ (జనంసాక్షి ): భీమ్‌గల్ పట్టణంలో ఆదివారం నిర్వహించే ఊర పండుగకు సర్వం సిద్ధం చేసినట్లు సర్వసమాజ్ కమిటీ అధ్యక్షుడు కృష్ణ తెలిపారు.ఉదయం చెట్టు కొట్టడం,విగ్రహాల చెక్కల ఊరేగింపుతో వేడుకలు ప్రారంభమవు తాయన్నారు. అనంతరం భూలక్ష్మి గుడి వద్ద ప్రత్యేక పూజలు,సాయంత్రం గొర్రెపోతు గావు పట్టడం,రాత్రి 10 గంటలకు మైసమ్మ గుడివద్ద ముగింపు పూజలు ఉంటాయని పేర్కొన్నారు.ప్రజలందరూ పాల్గొని పండుగను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.




## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్ డి ఓ, గంగయ్య

సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి) : మున్సిపాలిటీ పరిధిలోగల స్వప్న కాలనీ, వైశ్య భవన్, పద్మనాయక కళ్యాణ మంటపం లో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ ,హెల్ప్ డెస్క్ లను పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి పరిశీలించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలను నింపుట డిజిటలైజేషన్ చేసే ప్రక్రియపై సంబంధిత బూత్ స్థాయి అధికారులకు, ఆర్పి లకు, మునిసిపల్ సిబ్బంది,బి ఎల్ ఓ సూపర్వైజర్ లకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమములో సుల్తానాబాద్ తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ మునిసిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సిరికొండ విద్యుత్ శాఖలో ఇన్‌చార్జ్ పాలన ఇంకెన్నాళ్లు..

### 45 రోజులుగా రెగ్యులర్ ఏఈ లేరు.. వ్యవసాయ విద్యుత్‌పై రైతుల అసంతృప్తి

సిరికొండ, జూలై 11 (జనంసాక్షి): సిరికొండ మండల విద్యుత్ శాఖలో రెగ్యులర్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) లేకపోవడంతో విద్యుత్ సేవల నిర్వహణపై ప్రజలు, రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత మే 27న అప్పటి ఏఈ చంద్రశేఖర్ బదిలీపై వెళ్లిన అనంతరం సబ్ ఇంజనీర్ గంగారాం ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే 45 రోజులు గడిచినా నేటికీ రెగ్యులర్ ఏఈని నియమించకపోవడం చర్చనీయాంశంగా మారింది.మండల పరిధిలో విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, కొత్త కనెక్షన్లు, వ్యవసాయ విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి పలు సేవల కోసం ప్రజలు కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. పూర్తి స్థాయి ఏఈ లేకపోవడంతో పనుల పర్యవేక్షణ, పరిపాలనా నిర్ణయాల్లో కొంత జాప్యం ఏర్పడుతోందని వినియోగదారులు పేర్కొంటున్నారు.




ఇదిలా ఉండగా, ప్రస్తుతం వ్యవసాయానికి ఉదయం 3:15 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు, సుమారు 13 గంటల 45 నిమిషాలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. గతంలో 12 గంటల విద్యుత్ సరఫరా ఉండేదని, ప్రస్తుతం కొంత పెరిగినా ప్రభుత్వం ప్రకటించిన 24 గంటల ఉచిత వ్యవసాయ విద్యుత్ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని వారు వాపోతున్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం ఆశించిన స్థాయిలో లేక రైతులు బోర్లపైనే ఆధారపడుతున్న పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో పంటలను కాపాడుకోవడానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ అత్యవసరమని రైతులు చెబుతున్నారు. ఒకవైపు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుండగా, మరోవైపు పరిమిత గంటల విద్యుత్ మాత్రమే అందుతోందని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ప్రస్తుత ఇన్‌చార్జ్ ఏఈ గంగారాంను వివరణ కోరగా, వ్యవసాయ విద్యుత్ సరఫరా గంటలను స్థానికంగా నిర్ణయించేది కాదని, ఉన్నతాధికారుల నుంచి ప్రతిరోజూ వచ్చే టైమింగ్ మెసేజ్ ప్రకారమే విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకే షెడ్యూల్ అమలు చేస్తున్నామని, అందులో స్థానికంగా ఎలాంటి మార్పులు చేసే అవకాశం లేదని ఆయన వివరించారు. అయితే సిరికొండ విద్యుత్ శాఖకు వెంటనే రెగ్యులర్ ఏఈని నియమించడంతో పాటు, ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు తగిన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.



## బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం

పిట్లం జూలై 11(జనం సాక్షి) పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం అయినట్లు మండల అధ్యక్షుడు సాయి రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అధ్యక్షతన వహించిన జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం మరియు భవిష్యత్ కార్యాచరణాలను క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలను బలోపేతం చేయడం, ప్రజా సేవే లక్ష్యంగా ప్రజా సమస్యలపై పోరాటాలపై స్థానిక నాయకులతో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్ల పాలనలో ప్రగతి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్యఅతిథిగా విక్రమ్ రెడ్డి, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## SIR ఫారాలను వేగవంతం చేయాలి

ఇందల్వాయి, జనంసాక్షి ఇందల్వాయి మండల కేంద్రంలోని శనివారం ఇందల్వాయి గ్రామంలో జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల నమోదు ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు



ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వెనువెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఎన్యూమరేశాన్ వారాలను నమోదు కొరకు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.బీఎల్ఓలకు సూచించారు. హారాల నమోదుకు ఇందల్వాయి గ్రామపంచాయతీలో మార్కెట్ యార్డు, పెద్ద హనుమాన్ గుడి వద్ద రెండు కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగమణి గంగారాం, ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి భరత్, కారోబర్ పోచయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ జెగ్గ రాములు,బీఎల్వోలు,జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూలో చేరిన మున్సిపల్ కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది

కామారెడ్డి ప్రతినిధిజులై 11 (జనం సాక్షి) కామారెడ్డి: జిల్లా కేంద్రంలోని కామారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కంప్యూటర్ నిర్వహణ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు సుమారు 15 మంది సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) మున్సిపల్ కార్మిక సంఘంలో చేరారు. పోరాటాల ద్వారా కార్మికుల హక్కులను సాధించే సంఘంగా సీఐటీయూపై నమ్మకం ఉండటంతోనే ఈ సంఘంలో చేరినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు కందారపు రాజనర్సు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణలో సీఐటీయూ ఎల్లప్పుడూ ముందుంటుం దని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ కంప్యూటర్ నిర్వహణ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు సీఐటీయూలో చేరడం ఆనందదాయకమని, వారికి సంఘం తరఫున స్వాగతం పలికారు.అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కంప్యూటర్ నిర్వహణ సిబ్బంది వేతనాల సమస్యపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల పేరుతో వేతనాలు తగ్గించకుండా, గతంలో అమలైన రూ.22,600 వేతనాన్ని కొనసాగించాలని కోరారు.వినతిపై స్పందించిన చైర్‌పర్సన్, కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాలను చర్చించి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అయాజ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్. నర్సింగ్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రభు, జిల్లా కార్యదర్శి మహబూబ్‌తో పాటు బత్తిని నర్సింలు, ప్రవీణ్ నాయక్, ఆర్. నవీన్, మేఘా సాయి, బాలకృష్ణ, విజయ్, రాకేష్, కొమ్మురాజు, హేమలత, శిరీష తదితర కార్మికులు పాల్గొన్నారు.



# ఒక్క ఓటు మిస్ కావద్దు

## ఎస్ఐఆర్ పై తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక చొరవ

- ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రజలకు ఇబ్బంది కలగద్దు
- క్షేత్రస్థాయిలో విద్యార్థులకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన
- వార్డుకు ఇద్దరు చొప్పున ఎంపిక
- మున్సిపల్ కార్యాలయ ఆవ నలో విద్యార్థులకు అవగాహన సదస్సు





**సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ఒక్క ఓటు మిస్ కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఫోకస్ పెట్టారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియల మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్ ఐ ఆర్ పై అవగాహన నిర్వహించేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించి వార్డుల వారిగా నియమించాలని ఆదేశాలు జారీ చేయడంతో, శనివారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ విద్యార్థులతో సమావేశం నిర్వహించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు గాను వార్డుకు ఇద్దరు చొప్పున విద్యార్థులను నియమించి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఓటు హక్కు పత్రాలను నింపే బాధ్యతను అప్పగించారు. దీంతో క్షేత్రస్థాయిలో విద్యార్థులు శనివారం నుండే వార్డుల వారీగా వెళ్లి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కల్పించి వారికి చేదోడువాదోడుగా ఉంటూ, ఓటు హక్కు పత్రాలను నింపే బాధ్యతను తీసుకోనున్నారు. దీంతో ఎస్ఐఆర్ పై ప్రజలకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో సుల్తానాబాద్ మున్సిపల్ పాలకవర్గం చర్యలు చేపట్టింది. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఈనెల 24 చివరి తేదీ కావడంతో, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఏడవ వార్డు కౌన్సిలర్ ప్రదీప్ తదితరులు ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా బిఎల్ఓ లకు ప్రజలకు కొంత ఉపశమనం కలగనుంది. మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ప్రతి ఒక్క ఓటు ఎవ్వరు కోల్పోకుండా చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఎలాంటి అనుమానాలు ఉన్న బిఎల్ఓ లతోపాటు మున్సిపల్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను ఉపయోగించుకోవాలని, ఇంకా ఏమైనా అనుమానాలు ఉంటే తమకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వెంటనే ఇబ్బందులను తొలగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కౌన్సిలర్లు సిద్ధ తిరుపతి, కల్వల శంకరమ్మ ఓదెలు తదితరులు సందర్శించారు.



## ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు అత్యంత కీలకమైంది

- 7వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్
- ముమ్మరంగా ఓటర్ల జాబితా సవరణ

**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ-ఎస్ఐఆర్- 2026 అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 7వ వార్డులో ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పుల ప్రక్రియను అధికారులు,ప్రజాప్రతినిధులు వేగవంతం చేశారు. 7వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్ గత వారం రోజులుగా బూత్ స్థాయి అధికారులతో కలిసి వార్డులో ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. ఓటరు జాబితాలో కొత్తగా పేర్ల నమోదు,చిరునామా మార్పులు,అభ్యంతరాల తొలగింపుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తు ఫారమ్‌లను నింపడంలో ప్రజలకు సిబ్బంది ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు. ఈ ప్రత్యేక నమోదు ప్రక్రియను పర్యవేక్షించేందుకు శనివారం పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,తహసిల్దార్ రాజయ్య 7వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఈర్ల స్వరూప-సురేందర్ వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం అధికారులతో కలిసి ఆమె ఇంటింటికీ తిరుగుతూ,ఓటరు నమోదు ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వరూప మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు అత్యంత కీలకమైనది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026లో భాగంగా ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,అర్హులైన ప్రతి పౌరుడు తమ వివరాలను నమోదు చేసుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలి. అని పిలుపునిచ్చారు. ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించడానికి జూలై 24ను గడువుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్వోలు రజిత,ఉమారాణి,వార్డు ఆఫీసర్ అశ్విత,వార్డునాయకులు కట్ల అన్వేష్,అనాజ్ ఈశ్వర్,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి సుల్తానాబాద్ గురుకుల పాఠశాల కళాశాల

### - తల్లిదండ్రుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక - చైర్మన్ గా బందెల రాజశేఖర్ ఎన్నిక

**సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి) :**
తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల పాఠశాల కళాశాల సుల్తానాబాద్ తల్లిదండ్రుల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండవ శనివారం సందర్భంగా సుల్తానాబాద్ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో విస్తృతస్థాయి సమావేశం చేయగా, ఈ సందర్భంగా తల్లిదండ్రుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కృష్ణమాచార్య ప్రకటించారు. టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి సుల్తానాబాద్ గురుకుల పాఠశాల కళాశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గా బందెల రాజశేఖర్, వైస్ చైర్మన్ లంక దాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా గుండేటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు పానుగంటి శ్రీనివాస్, బొంకూరి సురేష్, కోశాధికారిగా మహంకాళి శ్రీనివాస్, కమిటీ సభ్యుల గోలి రమేష్, కందునూరి సదయ్య, ఈర్ల వెంకటస్వామి, ఎం రమ్యకృష్ణ, యు అనూష , కాశీ పాక భవాని, దేవి లాస్య ,వి సంతోష్, చింతనీ రాజేందర్, మంథని భానుచందర్, వి కుమారస్వామి మిగతా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతోపాటు పెద్ద ఎత్తున విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఎస్ఐఆర్ ను పరిశీలించిన బోధన్ ఆర్డీవో

**ఎడపల్లి, జూలై 11 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను శనివారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి పరిశీలించారు. బిఎల్వోల పనితీరుతో పాటు ఫారాల నింపే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ఫారాన్ని నింపేటప్పుడు ఓటు హక్కు దారులు తమ వివరాలను పూర్తిగా అందించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా ఫారంలో నింపి బిఎల్ఓలకు అందించాలని అప్పుడే వారి ఓటు ఉంటుందని విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. త్వరితగతిన ఎస్ఐఆర్ ఫారాలను అందించడం ద్వారా వంద శాతం నమోదు ప్రక్రియ ముగుస్తుందని అందుకు ప్రజలు సహకరించాలని ఆర్డిఓ విజయ కుమారి కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, బిఎల్వోలు ఉన్నారు.



## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి) :**
సుభాష్ నగర్ ఆరోవ వార్డు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను శనివారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కౌన్సిలర్లు భాకంసాయికిరణ్,ఉట్ల వర ప్రదీప్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని బిఎల్ఓలకు రెవెన్యూ మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఓటు హక్కు నమోదు పత్రాన్ని పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ప్రజలందరూ ఎస్ఐఆర్ సర్వేలో పాల్గొని ఓటును కోల్పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ లో మాక్ ఎలక్షన్స్




**సుల్తానాబాద్, జూలై 11(జనంసాక్షి) :**
మండలం లోని గర్రెపల్లి మోడల్ స్కూల్లో శనివారం నమూనా ఎన్నికలు ని భారత ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పించడానికి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, సమర్థవంతమైన పాఠశాల నిర్వహణ కోసం విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్, కొండయ్య రవీందర్, శ్రీనివాస్, అనిల్, సంధ్య ఉపాధ్యాయ,ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, జూలై 11 (జనంసాక్షి) :**
మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ లు కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, జ్యూస్‌లు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెండే శంకరయ్య, మల్కా భాగ్యలక్ష్మి,గుడ్ల వెంకటేష్,బండారి లత, ఉషణ అన్వేష్,ఎరవెల్లి అనిల్ రావు,వడ్లకొండ శశివర్ధన్ గౌడ్,వలస సాయికిరణ్,దాసరి వెంకటేష్,నల్లవెల్లి శంకర్,వీరగోని కిరణ్ గౌడ్,దాసరి పూర్ణచందర్, నల్లవెల్లి బాలకృష్ణ, మనుపటి బాలకృష్ణ, ఆకుల లక్ష్మణ్, ఈర్ల ప్రశాంత్, పోచంపల్లి ఈశ్వర్, కట్టగోని సాయి,కరెంగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి యజమానులు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణం లోని 19 మరియు 26 వ వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ ని శాలువాతో సన్మానించారు.అనంతరం వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలకు,ఇంటి యజమానులు మీఇంటి చుట్టూ,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నేను గత నెల రోజుల నుండి అన్ని వార్డులు తిరగడం జరుగుతుందని మీ ఇండ్లలో వెళ్లే చెత్తను మురికాలువలో వేస్తున్నారని అలా వెయ్యకుండా తడి-పొడి చెత్తగా వేరు చేసి మా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అన్నారు. 19 మరియు 26 వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఛ ఎమ్మెల్యే విజ్జన్న చేతుల మీదుగా ఇటీవల 19 వార్డులో కోటి 87 లక్షలు అలాగే 26 వార్డులో 46 లక్షల రూపాయలతో వార్డుల అభివృద్ధికి గాను శిలాఫలకం ప్రారంభించుకోవడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నల్లాల పద్మ,,నల్లాల సురేష్,సుధమల్ల అమ్రిష్,జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, సురేందర్,వార్డ్ ఆఫీసర్లు సురేష్ నాయక్, సురేష్,జవాన్ చిన్న, వేణు లాల్ ,ఎలక్ట్రీషన్ పులిపాక నరేష్ ,వాటర్ సప్లై సిబ్బంది మహేష్,మెప్మా ఆర్పీ హసీనా,ఆశ వర్కర్ తిరుమల మరియు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఆధ్వర్యంలో యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో, జిల్లాలోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో 3 నెలల పాటు ఉచిత శిక్షణ, ప్లేస్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీ, బీ.టెక్, డిప్లొమా, పీజీ పూర్తి చేసిన, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమానికి అర్హులు అని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎంఎస్ ఎక్సెల్, అడ్వాన్స్డ్ ఎక్సెల్, పవర్ బీఐ, పైథాన్, సాఫ్ట్ స్కిల్స్ వంటి నైపుణ్యాలపై అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా శిక్షణ అందించబడుతుందని, శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్‌తో పాటు ప్లేస్‌మెంట్ సహాయం అందించబడుతుందని, శిక్షణ ఉచితంగా అందించబడుతుందని, అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం ఒక్కసారి మాత్రమే రూ. 600 చెల్లించాల్సి ఉంటుందని, ఇతరత్రా ఎటువంటి ఫీజులు ఉండవని కలెక్టర్ పేర్కొన్నారు.కేవలం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులకు హాజరు తప్పనిసరి అని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 15లోపు పెద్దపల్లిలోని టాస్క్ ప్రాంతీయ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9059506807 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో

# స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ అవగాహన సదస్సు



**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :** యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో " (స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ ) అవగాహన కార్యక్రమం మంగళవారం పెద్దపల్లిలో ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి జిల్లా క్రీడా శాఖ అధికారి ఎ. సురేష్‌లి అధ్యక్షత వహించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బృందం విచ్చేసి వ్యాయామ ఉపధ్యాయులకు క్రీడలపై అవగాహన కల్పించారు.

**హైదరాబాద్ నుండి వచ్చిన నిపుణుల బృందం :**

1.విశాల్ –బాస్కెట్‌బాల్ కోచ్2. రహీం – ఫుట్‌బాల్ కోచ్ 3.రాహుల్ –ఫిజియోథెరపిస్ట్4.సిరాజ్ – కోఆర్డినేటర్ ల తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నలిఎస్ జి ఎఫ్ కార్యదర్శి కె. లక్ష్మణ్‌లి, నోడల్ ఆఫీసర్ టి. శోభారాణి, పేట అధ్యక్షులు వెల్పుల సురేందర్ కార్యదర్శి దాసరి రమేష్ మరియు అన్ని పాఠశాలల క్రీడా ఉపాధ్యాయులు పాల్గొన్నారు..జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ, క్రీడా నైపుణ్యాలు, ఫిజియోథెరపీ అవగాహన కల్పించడమే (స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్) యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలని ఆకాంక్షించారు.హైదరాబాద్ నుండి వచ్చిన కోచ్‌లు బాస్కెట్‌బాల్,ఫుట్‌బాల్ టెక్నిక్స్‌పై డెమో ఇచ్చారు. ఫిజియోథెరపిస్ట్ రాహుల్ గాయాల నివారణ, ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు క్రీడల ద్వారా కెరీర్ అవకాశాలపై స్పష్టత ఇచ్చిందన్నారు.



## రోడ్డు ప్రమాదానికి గురైన ప్రభాకర్ గౌడ్‌కు

# మీ సహాయం అందించండి

- ఒక ప్రాణాన్ని కాపాడి ఆ కుటుంబానికి అండగా నిలుద్దాం
- గౌడ సంఘం అధ్యక్షుడు బైరి అంజయ్య గౌడ్

**పెద్దపల్లి,జూలై 11(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామానికి చెందిన పల్లెర్ల ప్రభాకర్ గౌడ్ రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆయనకు అత్యవసరంగా ఖరీదైన వైద్యం కొనసాగుతోందనీ గౌడ సంఘం అధ్యక్షుడు బైరి అంజయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ గౌడ్ కుటుంబం నిరుపేద కావడంతో చికిత్స ఖర్చులను భరించడం వారికి భారంగా మారిందని దాతలు స్పందించి ఈ క్లిష్ట సమయంలో మీకు తోచినంత ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలవాలని హృదయపూర్వకంగా మనవి చేశారు.చిన్న సహాయం అయినా వారికి ఎంతో ఊరటనిస్తుంది.అలాగే ఈ సందేశాన్ని మీ స్నేహితులు, బంధువులతో కూడా పంచుకుని మరింత మంది వరకు చేరేలా సహకరించండి అనిలిజనం సాక్షిలి దిన పత్రిక ద్వారా ప్రచురణ చేశారు.

**బాధితుల బ్యాంక్ ఖాతా నెంబర్. 39965308351**
**(ఐ ఎఫ్ ఎస్ సి. ఎస్ బి ఐ ఎన్ 00 13338)**
**బ్యాంకు పేరు . స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

## విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

# ఉపాధ్యాయుల,సేవలతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సహాయ కేంద్రం ఏర్పాటు

**సుల్తానాబాద్,జూలై 11(జనంసాక్షి) :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి స్థానిక మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య మండలానికి చెందిన ఉపాధ్యాయులు, ఎం.ఆర్.సి సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విశిష్ట సేవలను అందిస్తున్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఎస్ఐ ఆర్ సహాయ కేంద్రం హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి, ఓటర్లకు అవసరమైన సమాచారం అందించడం, దరఖాస్తుల పూరణలో సహాయం చేయడం, సందేహాలను నివృత్తి చేయడం ప్రక్రియను సులభతరం చేయడం వంటి సేవలను అందజేస్తున్నారు. ఉపాధ్యాయులు ఎంఆర్ సి సిబ్బంది తమ విధులకు అదనంగా సాయంత్రం పూట 4.30 గంటల నుండి 6.30 గంటల,వరకు, ఆదివారం సాధారణ సెలవు దినాలలో స్వచ్ఛందము గా సేవలు అందించాలని అందించడం,వారి సామాజిక బాధ్యత, ప్రజాసేవ పట్ల తమకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం గా భావించి,ఈ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. ఈ సహాయ కేంద్రం ద్వారా ప్రజలు సులభంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కలుగు తుందన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఓటరులు ఈ సహాయ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకొని, ఎస్ ఐ ఆర్,ను విజయవంతం చేయాలని కోరారు.

# సేవా కార్యక్రమాలతో ఘనంగా టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి,జూలై 10(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులు జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఉద్యోగుల సంక్షేమంతో పాటు సామాజిక బాధ్యతను చాటిచెప్పేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు విశేషంగా పాల్గొని అభినందనలు తెలిపారు.విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీతో పెద్దపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీతో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సురేంద్ర ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విశేష సహకారం అందించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అయి రెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, బొంకూరి శంకర్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.టీఎన్‌జీఓస్ నాయకులు, ఉద్యోగులు, అభిమానుల సమక్షంలో శ్రీ బొంకూరి శంకర్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించి భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా శ్రీ బొంకూరి శంకర్ మాట్లాడుతూ, "నా జన్మదినాన్ని ఇంత అర్థవంతంగా, సేవా కార్యక్రమాలతో నిర్వహించడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఉద్యోగుల సంక్షేమంతో పాటు సమాజ సంక్షేమాన్ని కూడా టీఎన్‌జీఓస్ తన బాధ్యతగా తీసుకోవడం గర్వకారణం. విద్యార్థులకు విద్యా సహాయం, రక్తదానం, హరితహారం, అనాథా శ్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతృప్తిని చ్చింది. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మరింత విస్తృతంగా కొనసాగాలని కోరుకుంటు న్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యరెడ్డి సందీప్ రెడ్డి, జిల్లా కోశాధికారి కొమురయ్య, జిల్లా సంఘ బాధ్యులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, స్వప్న కుమారి, ప్రవీణ్, శ్రీధర్, రమేష్, సరిత, అంజయ్య, నిశాంత్ రావు, స్వప్న,శివ,టీఎన్‌జీఓస్ గ్రామీణ సంఘం అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి ప్రేమ్ సాగర్ మరియు వారి సంఘ సభ్యులు, పట్టణ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి మరియు వారి సంఘ సభ్యులు, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు భాగ్యమ్మ, కార్యదర్శి రాజిరెడ్డి మరియు వారి సంఘ సభ్యులు, రామగుండం యూనిట్ అధ్యక్షుడు జగన్, జిల్లా మాజీ జిల్లా కార్యదర్శి సందీప్ రావు, మంథని సంఘం కార్యదర్శి పవన్ రావు మరియు వారి సంఘ సభ్యులు, పీఓ ఫోరం ప్రతినిధులు మహేందర్ రెడ్డి, ఉస్మాన్, రామ్ కుమార్, మాజీ పీఏఓ ప్రభాకర్గారు, ట్రెజరీ ఫోరం ప్రతినిధులు గంగా రెడ్డి, సంతోష్, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, స్వప్న కుమారి, మనెమ్మ, రవి, దివ్య, శ్యాం కుమార్, మెడికల్ ఫోరం ప్రతినిధులు ప్రవీణ్, లక్ష్మణ్, రాజేశం, మధు, శ్రీనివాసులు, వెటరినరీ ప్రతినిధులు అధ్యక్షుడు రాజేందర్, కార్యదర్శి సాదిక్ వారి సంఘ సభ్యులు, అదేవిధంగా ఇరిగేషన్ శాఖ నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. సీపీఓ, రెవెన్యూ, వ్యవసాయ (అగ్రికల్చర్) ఫోరం, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, శంకరన్న అభిమాన సంఘం సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలి

○ జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్..

○ ముగిసిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ కార్యక్రమం..

**కరీంనగర్ కల్చరల్, జూలై 11 ( జనం సాక్షి)**
జిల్లా వ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించాల్సిన బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని ఆయన వ్యాయామ ఉపాధ్యాయులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల మరియు కోచ్ ల శిక్షణలోనే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి వచ్చిన అతిథి కోచ్ విశాల్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా శిక్షణను అందించే ముందు చేయించవలసిన లిజీతీఎ బీజూ, అనంతరం చేయాల్సిన కూల్ డౌన్ ఎక్సర్సైజ్ ల గురించి వివరించారు. విద్యార్థుల శారీరక తత్వాన్ని బట్టి వారికి నచ్చే క్రీడాంశాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపిక చేయాలన్నారు. అలాగే మరో కోచ్ మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నారులకు నిర్వహించవలసిన క్రీడలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు.





అలాగే చిన్నతనంలో విద్యార్థులు చేసే తప్పిదాలను వివరిస్తూ వాడికి పరిష్కారాలను తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు క్రీడల సమయంలో జరిగే వివిధ శారీరక దెబ్బలను తెలిపారు. అలాగే వాటికి పరిష్కార మార్గంగా ఫిజియోథెరపీ ఎలా చేయాలో సూచించారు. అనంతరం క్రీడా పాఠశాల విద్యార్థులతో వివిధ రకాలైన వామప్పులను చేపించి వ్యాయామ ఉపాధ్యాయులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ రహీం, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆడపు శ్రీనివాస్ , ఏ శంకరయ్య, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్,ఊఓ శ్రీనివాస్, వివిధ క్రీడా సంఘాల



బాధ్యులు గిన్నె లక్ష్మణ్, వంగపల్లి సూర్య ప్రకాష్, వీరన్న, కట్ట సంతోష్, డి సత్యానంద్, ఆర్ నరసయ్య, పి శ్రీనివాస్





లతోపాటు క్రీడా పాఠశాల కోచ్ లు ఇందిరా, పవన్, శ్రీకాంత్, శ్యాం,చంద్రశేఖర్, వి కిష్టయ్య,విక్రమ్, సంపత్ మరియు జిల్లాలోని 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి ప్రకటనను మీ అమూల్యమైన దినపత్రిక నందు ప్రచురించ గలరని మనవి.



# కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన 'గోయాజ్' లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షోరూమ్

## ప్రారంభోత్సవం సందర్భంగా ఆకట్టుకున్న ప్రత్యేక ఆఫర్లు..

### వినియోగదారులకు ఆహ్వానం

**కరీంనగర్ టౌన్, జూలై 11, (జనంసాక్షి)**
భారతదేశంలో ప్రముఖ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ 'గోయాజ్' కరీంనగర్ నగరంలో తన నూతన షోరూమ్‌ను శనివారం ఘనంగా ప్రారంభించింది. సుమారు 1,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ విశాలమైన షోరూమ్‌ను సంస్థ నిర్వాహకులు, ఆహ్వానిత అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు.సాంప్రదాయ వెండి ఆభరణాల నైపుణ్యానికి ఆధునిక డిజైన్లను జోడిస్తూ వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ షోరూమ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దక్షిణ భారతదేశంలో లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గోయాజ్, కరీంనగర్‌లో షోరూమ్ ప్రారంభించడం ద్వారా తెలంగాణలో తన విస్తరణను మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు.ఈ షోరూమ్‌లో వివాహాలు, శుభకార్యాలు, బహుమతులు, రోజువారీ వినియోగానికి అనువైన అత్యాధునిక డిజైన్ల వెండి ఆభరణాలు, సిల్వర్ గిఫ్ట్ ఐటమ్స్, పూజా సామగ్రి, సంప్రదాయ, ఆధునిక కలెక్షన్లు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాణ్యత, విశ్వసనీయత, వైవిధ్యమే తమ ప్రత్యేకత అని నిర్వాహకులు వెల్లడించారు.ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 11 నుంచి ఆగస్టు 2 వరకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. రూ.1 లక్షకు పైగా కొనుగోలు చేసే వారికి రూ.25 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.50 వేల కొనుగోలుపై రూ.12,500 విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.25 వేల కొనుగోలుపై రూ.6 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ, రూ.10 వేల కొనుగోలుపై రూ.2 వేల విలువైన ఉచిత సిల్వర్ జ్యువెలరీ అందజేస్తామని తెలిపారు. అలాగే అన్ని కొనుగోళ్లపై జీఎస్టీనీ సంస్థే భరిస్తుందని వెల్లడించారు.కరీంనగర్ ప్రజలు ఈ ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. త్వరలోనే మరిన్ని నగరాల్లో కొత్త షోరూమ్‌లను ప్రారంభించి దేశవ్యాప్తంగా గోయాజ్ సేవలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.

# శాతవాహన క్రీడా మైదానంలో అత్యాధునిక 'సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్' నిర్మాణానికి భూమి పూజ

## "విశ్వవిద్యాలయ స్థాయి క్రీడలకు పెద్దపీట- ఆచార్య ఉమేశ్"

**కరీంనగర్ కల్చరల్, జూలై 11 ( జనంసాక్షి)**
విశ్వవిద్యాలయ క్రీడా రంగాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లే దిశగా ఒక కీలక అడుగు పడింది. శాతవాహన క్రీడా మైదానంలో సుమారు రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన 'సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్' (మానవ నిర్మిత కృత్రిమ క్రీడా మార్గం) నిర్మాణ పనులకు ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ఈరోజు శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.క్రీడా మైదానాన్ని జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది క్రీడాకారులకు జాతీయ పోటీలకు సమానమైన ట్రాక్‌పై ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించి గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులలోని క్రీడా ప్రతిభను పెంచేందుకు ఈ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు వారికి జాతీయ స్థాయి శిక్షణ అవకాశాలను కల్పించేందుకు ఈ అధునాతన సింథటిక్ ట్రాక్ ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన, బలమైన యువతను దేశానికి అందించవచ్చని ఆయన పేర్కొన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులకు మెరుగైన శిక్షణా సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రణాళిక ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వారి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ముందుంటుం దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విసి ఓ ఎస్ డి డా. హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డా. సురేష్ కుమార్, ఆర్ట్స్, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతి, విశ్వవిద్యాలయ ఇంజనీర్ ప్రకాష్ రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిషోర్, క్రీడా శాఖ సెక్రెటరీ డా. నజీముద్దీన్ మున్వర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది క్రీడా విభాగం అధికారులు, పాల్గొన్నారు.





# మహిళామణికి జ్యోతి గాంధీ స్మారక పురస్కారం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఒడిదుడుకులు ఎదుర్కొని, అడ్డంకులు అధిగమించి నిజజీవితంలో విజేతగా నిలిచిన మహిళామణిని జ్యోతి గాంధీ స్మారక పురస్కారానికి ఎంపిక చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. జ్యోతి గాంధీ 5వ వర్ధంతిని పురస్కరించుకొని జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని తిలక్ నగర్ గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పురస్కార కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ గోదావరిఖనిలో విద్యాభివృద్ధిలో నాగార్జున స్టడీ సర్కిల్ నిర్వాహకులుగా, సేక్రేడ్ హార్ట్ స్కూల్ ఉపాధ్యాయినిగా జ్యోతి గాంధీ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఆమె స్మారకంగా జీవితంలో సక్సెస్ సాధించిన సామాన్య మహిళను, విజేతగా నిలిచిన విధివంచితులను ఎంచుకొని, సత్కరించడం.. వారిలో మరింత ఆత్మస్థైర్యాన్ని నింపుతుందన్నారు. కాగా యాసిడ్ దాడి బాధితురాలు సుజాతకు గతంలో పురస్కారం అందించగా.. విపత్కర పరిస్థితుల నుండి విజేతగా నిలిచిన లఘు చిత్ర నటి కీసుపిట్ట స్వప్నను ఈ యేడు పురస్కారానికి ఎంపిక చేసి, అతిథుల చేతుల మీదుగా



సన్మానించి, జ్ఞాపిక, నగదును అందజేశారు. నిర్వాహకులు దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనితా లలిత్ కుమార్, బీజేపీ జాతీయ నాయకులు ఎస్.కుమార్, కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, పెంట రాజేశ్, దామెర శంకర్, నరేష్ వర్మ, అలేఖ్య పటేల్, డాక్టర్ రంగ జ్యోతి, వర్షిణి వరుమణి, తదితరులు పాల్గొన్నారు.

# జులై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు ఏబీవీపీ పిలుపు

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి: ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు



**కరీంనగర్ టౌన్, జూలై 11, ( జనం సాక్షి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జూలై 14న జూనియర్ కళాశాలల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు అన్ని రకాల కళాశాలల బంద్ నిర్వహించనున్నట్లు ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు ప్రకటించారు. ఈ మేరకు కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో సుమారు రూ.11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విద్యను ప్రాథమిక హక్కుగా, సామాజిక సమానత్వానికి పునాదిగా భావించాల్సిన ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి తీసుకువస్తున్నాయని, పరీక్షలకు అనుమతించకపోవడం, సర్టిఫికెట్లు నిలిపివేయడం వంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు తమ చదువును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు కావడం లేదని పూసాల విష్ణు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని, ఉన్నత విద్యా రంగం నిధుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులు, మౌలిక వసతుల లేమి, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిపాలనా అంశాలుగా కాకుండా రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక అంశాలుగా పరిగణించాలని సూచించారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ఈ నేపథ్యంలోనే జూలై 14న రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యావేత్తలు బంద్‌కు మద్దతు ఇచ్చి ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సమాజంతో కలిసి మరింత ఉధృత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో స్టేట్ హాస్టల్స్ కో-కన్వీనర్ బామాండ్ల నందు, నగర కార్యదర్శి చిప్ప యోగేష్, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ గోసుకుల విఘ్నేష్, శివతో పాటు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# సదానందం కుటుంబాన్ని పరామర్శించిన రామగుండం ఎమ్మెల్యే



**ముత్తారం,జులై 11(జనంసాక్షి):** పెద్దపెల్లి జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం తండ్రి లింగయ్య అనారోగ్యంతో ఇటీవలన మృతి చెందగా విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు మక్కన్ సింగ్ ఠాగూర్ నేరుగా సదానందం నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. పెద్దవారిని కోల్పోవడం చాలా బాధాకరం. ఈ కష్ట సమయంలో మీకు అండగా ఉంటాం" అని ఎమ్మెల్యే చొప్పరి సదానందం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి,వైస్ చైర్మన్ పాతిపల్లి ఎల్లయ్య,మాజీ ఎంపీపీ మల్హార్ రావు,కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి,డిటి బాలరాజు,తాటిచెర్ల ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు,సీనియర్ నాయకులు సర్పంచ్లు,ఉపసర్పంచ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలి

## బి,ఆర్,ఎస్వి నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్



**సిరిసిల్ల టౌన్ జులై 11 (జనం సాక్షి)** గురుకుల విద్యాసంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన ఆహారం అందించడంలో పూర్తిగా విఫలమైందని బి,ఆర్,ఎస్వి నాయకులు కనిచర్ల రవి గౌడ్ ఆరోపించారు. సిరిసిల్ల లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మున్ననూరు ప్రాజెక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకులంలో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఆహార నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రతి గురుకులంలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని బీఆర్ఎస్వీ తీవ్రంగా ఖండిస్తోందని, గురుకుల విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం ఇకనైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,. మట్టి శ్రీనివాస్. సబల శేఖర్. బల్యాల ప్రవీణ్. బక్కని వేణు గోపాల్ యాదవ్. ఎస్.కె జూనియర్. శివ. అనురాగ్. తదితరులు పాల్గొన్నారు.




# బధిర ఉద్యోగులకు వినికిడిలో మాత్రమే లోపం?

## సేవాభావంలో, ప్రతిభలో కాదు

## టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, జూలై 11 ( జనంసాక్షి) :**

తెలంగాణ ఎన్జీవోల సంఘం అనుబంధంగా ఏర్పాటైన మాట వినికిడి లోపం (బధిర) ఉద్యోగుల రాష్ట్ర సంఘం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 10వ వార్షికోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా టీఎన్జీవో కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు అనిల్, జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బధిర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, బధిర ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు రమణారావు, టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 33 జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్షులు, కార్యదర్శులను, వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన బధిర ఉద్యోగులను రాష్ట్ర కార్యవర్గం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "బధిర ఉద్యోగులకు వినికిడిలో మాత్రమే లోపం ఉంటుంది గానీ, వారి ఆలోచనలో, ఆత్మవిశ్వాసంలో, సేవాభావంలో, క్రమశిక్షణలో, నిజాయితీలో, ప్రతిభలో ఎలాంటి లోపం ఉండదు" అని అన్నారు. హెల్మెట్ తయారీ నుంచి సామాజిక సేవ వరకు, డ్రైవింగ్ లైసెన్సుల సాధన నుంచి సాంకేతిక నైపుణ్యాల వరకు అనేక రంగాల్లో బధిర ఉద్యోగులు తమ ప్రతిభను చాటుతున్నారని కొనియాడారు. సమాజం వారిని జాలితో కాక, గౌరవంతో చూడాలని, వారి ప్రతిభకు తగిన గుర్తింపు లభించేలా ప్రతి శాఖ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బధిర ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు రమణారావు, టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంగేమ్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... బధిర ఉద్యోగులకు టీఎన్జీవోల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు శక్తి, సంతోష్, బాబు జాన్ చల్ల రాములు, క్రాంతి ప్రసాద్, తిరుపతయ్య, సోహియా, ప్రణతితో పాటు రాజా వీర్ రెడ్డి, కీర్తి, చైతన్య, రోహిత్ రెడ్డి, సురేష్, మహేష్, ఆంజనేయులు, దేవయ్య, లక్ష్మయ్య, చిన్నయ్య, ధనరాజ్ తదితర రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, బధిర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ధరణి, భూ భారతి పోర్టల్ లు

# దొందు దొందే

- ఈ పోర్టల్ లతో భారీగా భూ స్కాం
- బిజెపి జిల్లా నాయకులు మామిడిపెల్లి ప్రసాద్

**ఎండపల్లి జగిత్యాల జిల్లా జనం సాక్షి :-**



తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి, ప్రస్తుత అధికార కాంగ్రెస్ చేపట్టిన భూభారతి పోర్టల్ లు దొందూ దొందేనని బిజెపి జిల్లా నాయకులు మామిడిపెల్లి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ పోర్టల్ ల ద్వారా పేదల భూములు భారీ స్థాయిలో ఆక్రమణకు గురయ్యాయని, ఈ పోర్టల్ లు అమల్లోకి వచ్చిన తర్వాత పేద రైతులు తమ భూముల వివరాల కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. ఈ పోర్టల్ ల సహాయంతో ఉమ్మడి వెల్గటూర్ మండలంలో కొందరు నాయకులు తమ రాజకీయ పలుకుబడితో భూమి యజమానికి తెలియకుండానే భూ రికార్డుల్లో పేర్లు మాయం చేసి తమ బంధువులు, అనుయాయుల పేరున అక్రమంగా భూ బదలాయింపులు చేయించుకున్నారని ఆరోపించారు. దీంతో అసలైన భూ యజమానులు తమ భూములను తిరిగి రికార్డుల్లో చేర్పించుకునేందుకు జిల్లా, మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, దరఖాస్తులు సమర్పిస్తూ నానా తంటాలు పడుతున్న అధికారుల్లో మాత్రం కదలిక రావడం లేదని వాపోయారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ భూ బదలాయింపుల దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి భూ రికార్డులను సవరించాలని డిమాండ్ చేశారు.

# కరెంట్ షాక్‌తో రైతు మృతి - కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

## .బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ..

**ముత్తారం జులై 11(జనంసాక్షి)**

ముత్తారం మండల కేంద్రం లో పొలంలో పని చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు మారం వెంకట్ రెడ్డి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శనివారం పరామర్శించారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ముత్తారం గ్రామానికి చెందిన మారం వెంకట్ రెడ్డి ళి48ఠి ఇటీవలన పొలం వద్ద ఉన్న మోటారు పనిచేయడం లేదని ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి మరమ్మతు చేస్తుండగా అనుకోకుండా కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్య పుట్ట మధుకర్ నేరుగా బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోవడం చాలా బాధాకరం. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం. ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం వెంటనే అందించేలా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి,తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మేయర్

## కేంద్రమంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకల్లో ఫలు సేవా, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మేయర్ కోలగాని శ్రీనివాస్





**కరీంనగర్ బ్యూరో, జూలై 11 (జనంసాక్షి) :**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం కరీంనగర్ నగరంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ సారథ్యంలో జరిగిన ఈ వేడుకలు నగరవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తలపించాయి. నగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలతో బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ప్రత్యేకంగా కనిపించాయి. మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరం నలుమూలలా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం మేయర్ కొలగాని శ్రీనివాస్ తీగలగుట్టపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి జన్మదినోత్సవ వేడుకలను ప్రారంభించి, నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలకు, ప్రోగ్రామ్‌లకు హాజరయ్యారు. తీగల గుట్టపల్లి లోని శ్రీకోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని భగవంతుడిని మేయర్ కోలగాని శ్రీనివాస్ ప్రార్థించారు. అనంతరం తెలంగాణ చౌక్‌లో బిజెపి జిల్లా జిల్లా శాఖ, నగరపాలక సంస్థ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన 54 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలతో కలిసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కరీంనగర్ బస్టాండ్ ఎదురుగా , టవర్ సర్కిల్ ప్రాంతాలలో తన ఆధ్వర్యంలో చేపట్టిన అన్న దాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు దుప్పట్ల పంపిణీ చేశారు. పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో, బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో నాకా చౌరస్తాలో చేపట్టిన రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదాతలను ఉత్సాహపరిచారు. 35వ డివిజన్ లో మొక్కలు నాటారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని మేయర్ కోలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో ఈసీజీ, 2డి ఈకో , బిపి, షుగర్ , ఇతర ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మంచిర్యాల చౌరస్తాలోని వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. బిజెపి కార్పొరేటర్ ఏపీపీ చంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన అల్పాహార పంపిణీ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస పాల్గొని అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగామేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజా నేత బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా నగరవ్యాప్తంగా చేపట్టినఅనేక సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. ముఖ్యంగా కార్పొరేటర్ నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన బండి సంజయ్, క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత బండి సంజయ్ అని కొనియాడారు. "దేశ ప్రగతి కోసం, కరీంనగర్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న బండి సంజయ్ కుమార్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బండి సంజయ్ బాటలోనే నడుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దామంతా నిరంతరం కృషి చేస్తామని కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, బిజెపి కార్పొరేటర్లు కోఆప్షన్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్ జులై 11 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 55 జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, శీలం రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మొర్రాయి పల్లె సర్పంచ్ మెంగని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, శ్రీనివాస రావు, బాధ నరేష్, కోలా కృష్ణా, కార్తీక్ రెడ్డి, వరి వెంకటేష్, మెంగని మహేందర్, కామెటికారి పద్మ, కట్కం మహేష్, మార్గం వేణుగోపాల్ ,అనిల్ రవి, శ్రావణ్,చంద్రశేఖర్, అజయ్, వినయ్, దీటి సత్తయ్య, భూక్యా మోహన్, రమేష్, అనిల్, పప్పుల శ్రీకాంత్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువు రాని వారికి, వృద్ధులకు నేనే అండ

## సర్పంచ్ మంజుల రాజు



**రుద్రంగి జులై 11 (జనంసాక్షి)**
ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం తెలంగాణలో జోరుగా సాగుతోంది.అయితే తండాల్లో చదువు రాని వారు, వృద్ధులు ఓటర్ నమోదు పత్రం ఎలా నింపాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు.
ఈ నేపథ్యంలో అడ్డా బోర్ తండా సర్పంచ్ గుగులోత్ మంజుల రాజు వినూత్న నిర్ణయం తీసుకున్నారు.బి ఎల్ ఓ బానోతు నీల తో కలిసి తానే స్వయంగా ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు ఫారం నింపడంలో సహాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల రాజు మాట్లాడుతూ...మా తండాలో చాలా మంది అవ్వా తాతలు ఉన్నారు. ఫారంలో ఏం రాయాలో, ఎక్కడ సంతకం చేయాలో వాళ్లకు తెలియదు. ఒక్క ఓటు కూడా వృథా కాకూడదు, ఒక్క అర్హుడు కూడా జాబితాలో మిస్ కాకూడదు. అందుకే నేనే కలం పట్టా అని మంజుల రాజు చెప్పారు.

# జెట్టక్కను తరిమికొట్టే కార్యక్రమం విజయవంతం చేయాలి

## ఏఎంసీ చైర్మన్ తిరుపతి

**రుద్రంగి జూలై 11 (జనంసాక్షి)**



రుద్రంగి మండలకేంద్రంలో ఆదివారం జెట్టక్కను తరిమికొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ తో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని గతంలో మన పూర్వీకులు గ్రామంలోని జెట్టక్కను అనగా దరిద్ర దేవతను గ్రామంలో నుండి వెల్లగొట్టలనే ఉద్దేశంతో ఇంట్లోని పాతవస్తువులను బట్టలను చీపురు కట్టలను చటలను ఇతర వస్తువులను డప్పుల మోతలతో గ్రామ శివారు వరకు ర్యాలీగా వెళ్లి పడేయడం వల్ల గ్రామంలోని జెట్టక్క దరిద్ర దేవత బయటకు వెళ్లి లచ్చక్క అనగా లక్ష్మీదేవి గ్రామంలోకి వస్తుందని దానితో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుంటాయని మన పూర్వీకులు ఇట్టి ఆచారం తీసుకువచ్చారని మన గ్రామంలో ఆదివారం రోజున జెట్టక్క కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలు కుల సంఘాల సభ్యులు సహకరించి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును వ్యతిరేకించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కొమ్మెట రాజు

**ముస్తాబాద్ జులై 11 (జనం సాక్షి)**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెట రాజు మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతుల సమస్యలను గాలికి వదిలేసి కౌలు రైతుల నడ్డి విరిచి. కాళేశ్వరం కూలిపోతుందని అబద్ధపు మాటలు చెప్పుకుంటూ పూటకొక్క మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సామంత మంత్రులు ఇచ్చిన హామీలపై పనిచేయడం మానేసి కాలేశ్వరం పేరుతో కాలయాపన తప్ప చేసిందేమీ లేదు గోదావరి జలాల నీళ్లు ఎటు పోతున్నాయో. రాష్ట్ర ప్రజలందరూ మిమ్మల్ని గమనిస్తున్నారు. నీ మనవడికి పూరీలు వేసి తిన పెట్టే ప్రేమ తెలంగాణ రైతన్న మీద లేకపాయే. మీ భాష మీరు మాట్లాడుతున్న తీరును ఈనాటి యువతరం పిల్లలు మహిళలు ప్రజలు. ప్రజా సంఘాలు రాజకీయ నాయకులు మీ మాటలు గమనిస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోతామనే ఫ్రస్ట్రేషన్ లో మాట్లాడుతున్నారు. కెసిఆర్ గారిని, కేటీఆర్ గారిని, హరీష్ రావు గారిని, తిట్టడానికి సభ పెట్టుకున్నట్లు ఉందని తెలంగాణ ప్రజలందరూ మాట్లాడుకుంటున్నారు. మళ్ళీ గెలుస్తామని పగటి కలలు కంటున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి. 2029 లో కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి ని ప్రజలే నిర్ణయించి ఎన్నుకుంటారు అన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జి.హారిక

**మల్యాల జూలై 11 (జనం సాక్షి)**
తాటిపెల్లి గురుకుల పాఠశాలకు చెందిన జి.హారిక జూలై 12 వ తేదీన హైదరాబాద్ లోని గార్డియం ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో 600 మీటర్ల పరుగు పందెంలో పాల్గొంటున్నట్లు పిఈటి మధులిక తెలిపారు.ప్రిన్సిపాల్ మానస,అధ్యాపక బృందం అభినందించారు.



# గోల్డెన్ అవర్‌లో సకాలంలో చికిత్సే ప్రాణ రక్షణకు భరోసా

**◆ప్రమాదం తర్వాత తొలి గంటే కీలకం.. ◆ట్రామా కేర్‌పై వైద్యుల అవగాహన ..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
గోల్డెన్ అవర్ లో సకాలంలో చికిత్స ప్రాణ రక్షణకు భరోసా అని కరీంనగర్ మేడికవర్ ఆస్పత్రి వైద్యులు అన్నారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ట్రామా కేర్ అవగాహన సదస్సులో రోడ్డు ప్రమాద బాధితులను 'గోల్డెన్ అవర్'లోపు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ రాజీవ్ రెడ్డి, డాక్టర్ దిలీప్ రెడ్డి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను సకాలంలో, ముఖ్యంగా 'గోల్డెన్ అవర్' (తొలి గంట) లోపు ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు స్పష్టం చేశారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ట్రామా కేర్ (అత్యవసర వైద్యం) అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్ రెడ్డి, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే అన్ని రకాల వైద్య విభాగాలు (మల్టీ స్పెషాలిటీ) ఒకే చోట అందుబాటులో ఉన్న ఆసుపత్రికి తరలిస్తే బాధితులకు తక్షణమే సమగ్ర చికిత్స అందించి ప్రాణాలు కాపాడడం సులువవుతుందని పేర్కొన్నారు.క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, అనస్థీషియా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## బోధన్ పట్టణంలో ఎస్ఐఆర్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

### వంద శాతం సాధించిన బీఎల్వోలకు అభినందన

**బోధన్, జూలై 11 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ కేంద్రాలను శనివారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి పరిశీలించారు. ఈ మేరకు బిఎల్ఓలతో పాటు పట్టణంలో యువతి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎస్ఐఆర్ పారాలను నింపే ప్రక్రియలో చేయూతను అందించడం అభినందనీయమన్నారు. అయితే ఓటర్ దారులు ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఐఆర్ ఫారాలను నింపి బిఎల్ఓ లకు అందించాలని అప్పుడే వారి ఓటు ఉంటుందన్నారు. రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు వెంటనే ఆ వివరాలు తెలియజేసి కేవలం ఒకే చోట ఓటు హక్కు పొందే విధంగా ఫారాలను నింపాలన్నారు. అనంతరం వంద శాతం డిజిటలైజేషన్ సాధించిన భూలక్ష్మి క్యాంప్, లంగ్డాపూర్ బీఎల్వోలను ఆర్డీవో విజయ కుమారి అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గోపాల్ కుటుంబానికి అండగా ఉంటా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 11 (జనం సాక్షి)**



గోపాల్ మృతి అత్యంత బాధాకరమని, ఎమ్మెల్యే కే.టీ.ఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామానికి చెందిన యాదవ సంగం మాజీ అధ్యక్షుడు, గంధం గోపాల్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రగ్ర్భ్రాంతి వ్యక్తం చేశారు.గోపాల్ మృతి బాధాకరమని పేర్కొంటూ,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుడు గోపాల్ కుటుంబానికి తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్ల మధు,మిసాల కృష్ణలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గోపాల్ ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కేటీఆర్ ఆకాంక్షించినట్లు చెప్పారు.అలాగే గోపాల్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.బి.ఆర్.ఎస్. పార్టీ మండల శాఖ పక్షాన కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాట్ల మధు, కృష్ణ, బండి దేవేందర్ యాదవ్, బొడ్డు శ్రీధర్ లు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు కందకం తీసి అడ్డు కట్టేసిన పోలీసులు:ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక జులై 11 ( జనం సాక్షి).**



వీణవంక మండలంలోని కొండపాక మానేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణాకు వీణవంక పోలీసులు చెక్ పెట్టారు.వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో కొండపాక మానేరు వాగు నుండి అక్రమంగా రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు శనివారం రోజున కొండపాక మానేరు వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రోడ్డు మార్గాన్ని జెసిబి సహాయంతో కందకం తవ్వి,అక్రమ ఇసుక రవాణా మార్గాన్ని నిలిపివేశారు.ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు భారీగా తరలిరావాలి..

**- బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపు..**

**గోదావరిఖని, జనంసాక్షి :**



తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయింపునకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సింగరేణి సంస్థకు, కార్మికులకు ఎంతో మేలు చేసే చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మంగళవారం రామగుండం రీజియన్‌కు విచ్చేసి సింగరేణి కార్మికులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలకాలని ఆమె పిలుపునిచ్చారు. తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించడం వల్ల సంస్థ భవిష్యత్తు మరింత బలోపేతం కావడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధికి భరోసా లభిస్తుందని సంధ్యారాణి పేర్కొన్నారు. ఈ కీలక నిర్ణయం కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు తమ కృతజ్ఞతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.సింగరేణి అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతుగా ప్రతి కార్మికుడు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కందుల సంధ్యారాణి తన పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## ప్రీ ప్రైమరీ స్కూల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం..

**చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్ ఆకవరం భవాని..**

**చిగురుమామిడి జులై 11(జనంసాక్షి):**
5ఏళ్ల లోపు చిన్నారులను ప్రి ప్రైమరీ స్కూల్లో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని,ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతి గదిని సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,మండల విద్యాధికారి జయప్రద స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇర్షాద్ లు శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పలకలు,ప్రీ ప్రైమరీ పుస్తకాలను అందజేశారు.అలాగే చిన్నారులకు పలకలపై అక్షరాలు రాయిస్తూ చదువుపై ఆసక్తి పెంపొందించేలా అక్షరాభ్యాసం చేయించారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు రజని,అన్నపూర్ణ,ప్రభాకర్ రెడ్డి,సిఆర్ పి బెజ్జంకి ఆంజనేయులు,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ జమున,చిన్నారుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న సేవలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**మల్యాల జూలై 11 (జనంసాక్షి)**



తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు. మంత్రికి దేవస్థాన అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు,ఈఓ ఎస్.అంజనారెడ్డి శాలువాతో సత్కరించారు.అనంతరం మంత్రి క్షేత్రపాలకుడైన శ్రీ బేతాళస్వామిని కూడా దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్,రాజేందర్ రెడ్డి,ఎస్సై సందీప్,ఏఎస్సై రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఆలయ నూతన ప్రధాన ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల జూలై 11 (జనం సాక్షి)**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధాన ముఖద్వారాన్ని శనివారం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ప్రారంభించారు.వేద పండితులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు,ఈవో అంజన రెడ్డి శేష వస్త్రంతో సత్కరించారు.ఆలయ పాత ముఖద్వారం శిథిలావస్థకు చేరడంతో భక్తుల సౌకర్యం మరియు ఆలయ సౌందర్యాన్ని దృష్టిలో ఉంచుకుని దేవస్థాన అధికారులు నూతన ముఖద్వారాన్ని తయారు చేయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.అంజనా రెడ్డి, సర్పంచ్ దారం ఆదిరెడ్డి,మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్,శనిగారపు తిరుపతి,సతీష్ రెడ్డి ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు,ఏ ఈఓ హరిహరనాథ్, సుపేరెండేంట్ లు చంద్రశేఖర్,సునీల్,టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్,అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొనారు.

## కరీంనగర్ లో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**◆బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు. .**

**◆క్యాంపు కార్యాలయంతో పాటు పోలీస్ క్వాటర్స్ పాఠశాలలో కేక్ కట్ చేసి.. విద్యార్థులకు పాఠశాల వస్తువుల పంపిణీ చేసిన సునీల్ రావు..**

**కరీంనగర్ బ్యూరో, జూలై 11 (జనంసాక్షి) :**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు కరీంనగర్ లో ఘనంగా జరిగాయి. శనివారం రోజు బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పలువురు బీజేపి నాయకులు కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. శనివారం రోజు 42వ డివిజన్ భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచా కల్చి సంబరాలు చేశారు. అనంతరం డివిజన్ ప్రజలకు పూలు, పండ్లు, ఔషధ మొక్కలను పంపిణీ చేసి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మీ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలనే మంత్రి బండి సంజయ్ కుమార్ సంకల్పం మేరకు ఆయన జన్మదిన సంధర్బంగా భగత్ నగర్ లోని పోలీస్ క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాలలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రత్యేక సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే దాదాపు 60 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, షూస్, సాక్సులు, బెల్టులు, టై, బ్యాడ్జీలు, నోట్ బుక్స్, పెన్నులు, ఇతర స్టేషనరీ వస్తువులను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ప్రజల శ్రేయస్సు కోసం



అహర్నిశలు కృషి చేస్తున్న బండి సంజయ్ కుమార్ కు భగవంతుడు "ఆయురారోగ్యాలు అందించి భవిష్యత్తులో రాజకీయంగా ఆయనకు మరింత శక్తిని ప్రసాదించి, మరిన్ని ఉన్నత పదవులు వరించాలని, ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని తెలిపారు. బండి సంజయ్ కుమార్ సంకల్పం మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో గొప్ప విద్యాస్ఫూర్తిని నింపి వారికి చదువు పట్ల ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో సామాజిక కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో బీజేపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.